సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...

# ఆదిలాబాద్ సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com

మంగళవారం 01 ఏప్రిల్ 2025 పేజీలు 01

☆ మంచిర్యాల ★ నిర్మల్ ☆ కొమురం భీం ఆసిఫాబాద్



### నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూతగా

## రాజీవ్ యువ వికాసం

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**మంచిర్యాల ప్రతినిధి,మార్చి 31, సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకం ద్వారా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూతనందించి వివిధ రంగాలలో వారు రాణించేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. వీలైనంత ఎక్కువ మంది అర్హులకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకం ద్వారా చేయూత అందించడం జరుగుతుందని, తద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందని అన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలని తెలిపారు. 50 వేల రూపాయల లోపు రుణం 100 శాతం మాఫీ, 1 లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం రాయితీ, 1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ, 2 లక్షల రూపాయల నుంచి 4 లక్షల రూపాయల వరకు 70 శాతం రాయితీ లభిస్తుందని, రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణాల ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం 1లక్ష50 వేల రూపాయలలోపు ఉండాలని, పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం 2 లక్షల రూపాయలలోపు ఉండాలని తెలిపారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ / మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో అందించాలని తెలిపారు. ( మిగితా..2లో )



### రాజీవ్ యువ వికాసం ద్వారా

## అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి అవకాశం

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు చేయూత అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి అవకాశం కల్పించడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకం ద్వారా వీలైనంత ఎక్కువ మంది అర్హులకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకం ద్వారా చేయూత అందించడం జరుగుతుందని, తద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందని అన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 14 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలని తెలిపారు. 50 వేల రూపాయల లోపు రుణం 100 శాతం మాఫీ, 1 లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం రాయితీ, 1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ, 2 లక్షల రూపాయల నుంచి 4 లక్షల రూపాయల వరకు 70 శాతం రాయితీ లభిస్తుందని, రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణాల ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం 1 లక్ష 50 వేల రూపాయల లోపు ఉండాలని, పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం 2 లక్షల రూపాయలరూపాయల లోపు ఉండాలని తెలిపారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ / మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో అందించాలని తెలిపారు.





జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, దినపత్రికలు, ప్రసార సాధనాల ద్వారా గ్రామీణ ప్రాంతాల వరకు ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్హత గల నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ గడువు ఏప్రిల్ 14 వరకు పొడగింపు

**- జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకాలకు ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ ఈబిసీ బీడబ్ల్యూఎస్‌కు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు చేసుకొని ప్రజాపాలన సేవా కేంద్రం మండల పరిషత్ కార్యాలయంలో మున్సిపల్ కార్యాలయంలో అందచేయాలని, మీ సేవా కేంద్రాలలో దరఖాస్తులు చేసుకొనేవారు అదనపు చార్జీలు చెల్లించనవసరం లేదని స్పష్టం చేశారు.దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ఈ నెల 14 వరకు పొడిగించారని,ఆసక్తి గల వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పాలనాధికారి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకం పై రాష్ట్ర డిప్యూటీ సిఎం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి, నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో అవకాశాలు కల్పించడం జరుగుతుందని అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆన్నారు. ( మిగితా...2లో )




## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**పెంబి, మార్చ్ 31,సూర్య మేజర్ న్యూస్:** తాను సాగు చేస్తున్న మొక్కజొన్న పంటకు నీరు పారించేందుకని వెళ్లి విద్యుత్ షాక్‌కి గురై రైతు మరణించిన ఘటన పెంబి మండలంలోని వేణునగర్‌లో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వేణునగర్ గ్రామానికి చెందిన ఆత్రం నాగోరావు సోమవారం ఉదయం 5:30 సమయంలో తాను సాగుచేస్తున్న మొక్క జొన్న పంటకునీరు పారించేందుకని వెళ్లి విద్యుత్ షాక్‌తో ప్రమాదవశాత్తు అక్కడికక్కడే మరణించినట్లు తెలిపారు.మృతుడి తమ్ముడు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో పంట చేనుకి వెళ్లి చూడగా నాగోరావు మరణించి ఉండటాన్ని గమనించినట్లు తెలిపారు.మృతునికి భార్య, ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య సురేఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెంబి ఎస్సై ఎం. హనుమండ్లు తెలిపారు.



## నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంబిస్తున్నాం - రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :** రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 14, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. ( మిగితా...2లో )



# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విధ్వాంసకాండను వెంటనే ఆపాలి



**- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను, విద్యార్థి సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలి. - హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని వెంటనే ఆపాలి.- అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఎఐఎఫ్డిఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ డిమాండ్.**

**బెల్లంపల్లి, మార్చి 31, సూర్య మేజర్ న్యూస్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం కు వ్యతిరేకంగా ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల వేలాన్ని ఆపాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు జేసీబీని అడ్డుకుంటూ విద్యార్థులు చేస్తున్న ఆందోళనను విచ్ఛిన్నం చేసి అక్రమ అరెస్టులు చేయడం హేయమైన చర్య అని, అరెస్టు చేసిన విద్యార్థి సంఘాల నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమించుకొని వేలం వేసేందుకు సిద్ధమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడిదారుల దాహం తీర్చేందుకే భూముల అమ్మకానికి ముందుకు అడుగులు వేస్తుందని, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూమిని ఎరగా చూపి ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు తాకట్టుపెట్టే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని, యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా భూములనే కొల్లగొట్టేందుకు సిద్ధమైతే భవిష్యత్తులో యూనివర్సిటీలో ఉనికి ప్రమాదకరంగా మారునుందని, ప్రభుత్వాల నుండి ఎదురయ్యే ప్రమాదకర పరిస్థితిలను గమనించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు భవిష్యత్తులో ప్రయోగశాలలకు అవసరమైన భూములు చేజారిపోతే భవిష్యత్ తరాల విద్యార్థులకు యూనివర్సిటీ ఉనికికి ప్రమాదమని న్యాయబద్ధంగా భూముల రక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల గొంతు నొక్కి అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని, ఇలాంటి నియంతృత్వ విధానాలను కొనసాగించిన కేసీఆర్ ను గద్దె దింపి కాంగ్రెస్ ను అధికార పీఠాన్ని ఎక్కిస్తే విద్యార్థులని చూడకుండా పోలీసులతో దుశ్చర్యలకు పాల్పడుతూ విద్యార్థి వ్యతిరేక విధానాలను కొనసాగిస్తుందని, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టును అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండిస్తుందని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి పోలీసులు వెనకకు వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, విద్యాలయాల్లో విధ్వంసకాండాను వెంటనే ఆపాలని, భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉదృతం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని హెచ్చరించారు.

## వెడ్మ ఫౌండేషన్ ద్వారా చిన్నారికి చేయూత

**కడెం,మార్చి 31, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని గంగన్నపేట గ్రామానికి చెందిన కోవ కౌసల్య నెల రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు తుది శ్వాస విడిచింది. ఆమెకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మానవత దృక్పథంతో స్పందించిన వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆ చిన్నారులకు తనవంతుగా 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.



ఈ సందర్భంగా వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే వెడ్మ ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాబోధి విహార్‌ను బౌద్ధులకు అప్పగించాలి - సమతా సైనిక దళ్

**వాంకిడి, మార్చి 31,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధవిహారంలో జరిగిన



సమావేశంలో బౌద్ధ బంధువులు కీలక నిర్ణయం తీసుకున్నారు. బీహార్ రాష్ట్రంలోని బుద్ధగయలో ఉన్న మహాబోధి మహా విహార్‌ను బౌద్ధులకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 5న "చలో బౌద్ధగయ" మార్చ్‌ను నిర్వహించనున్నారు. ఈ మార్చ్‌లో పాల్గొనలేని వారు, హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ నుండి ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు మహా శాంతియుత ర్యాలీలో పాల్గొనాలని కోరారు.అదే విధంగా, ఏప్రిల్ 3న ఆదిలాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో శాంతియుత మార్చ్‌ను కూడా నిర్వహించనున్నారు. ఈ మార్చ్‌లో బాబా సాహెబ్ అంబేద్కర్ అనుయాయులు, బౌద్ధ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సమతా సైనిక దళ్ జిల్లా ఇన్‌చార్జి దుర్గం సందీప్ పిలుపునిచ్చారు.అలాగే, ఏప్రిల్ 5న సామ్రాట్ అశోక జయంతి, ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని సమావేశంలో సూచించారు.ఈ సమావేశంలో సమతా సైనిక దళ్ సభ్యులు, వాంకిడి బౌద్ధ సమాజ అధ్యక్షులు మహాత్మా రాజేంద్రప్రసాద్, సమాజ నాయకులు ఖోబ్రాగడే విలాస్, అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి రాంటెంకె ప్రతాప్, కోశాధికారి విజయ్ ఉప్రే, శ్యామ్ రావు దుర్గే,రమేష్ జాడే, సమతా సైనిక దళ్ సభ్యులు కోయల మహేష్, సెల్వట్కర్ రాకేష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూతగా రాజీవ్ యువ వికాసం - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**మొదటి పేజీ తరువాయి...**



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా




చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హత గల నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. దినపత్రికలు, ప్రసార సాధనాల ద్వారా గ్రామీణ ప్రాంతాల వరకు ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచారం నిర్వహిస్తున్నామని, జిల్లాలో అర్హత గల వారికి దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన ధ్రువపత్రాల జారీలో సంబంధిత తహసిల్దార్ల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల అభివృద్ధి శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, లీడ్ డిస్టిక్ మేనేజర్ తిరుపతి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంబిస్తున్నాం

### - రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**మొదటి పేజీ తరువాయి..**

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ మాట్లాడుతూ, రాజీవ్ యు వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన



వివరాలను అధికారులకు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, మైనార్టీ అధికారి మోహన్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ గడువు ఏప్రిల్ 14 వరకు పొడగింపు

### - జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**మొదటిపేజీ తరువాయి...**



ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్ల పై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు ఈ పథకాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్‌ని వివరించారు. ముఖ్యమంత్రి తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. వరుస సెలవుల నేపథ్యంలో ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు గడువు పెంచడం జరిగిందనీ, జూన్ 2 న అర్హులకు మంజూరు పత్రాలు అందజేయాలని , జూన్ 2 నుంచి 9 వరకు ప్రతి రోజు ఒక మండలం చొప్పున నియోజకవర్గం అంతటా శాంక్షన్ లెటర్లు అందజేయాలని తెలిపారు. జూన్ 9 తర్వాత శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించాలని, 50 వేల వరకు లబ్ధి పొందిన వారికి వారం రోజులపాటు, 50 వేల నుంచి రెండు లక్షల వరకు లబ్ధి పొందిన వారికి 15 రోజులపాటు, 2 లక్షల నుంచి నాలుగు లక్షల వరకు ప్రయోజనం పొందిన వారికి నెలరోజుల పాటు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన వారికి వెంటనే గ్రౌండింగ్ చేసి నగదు అందజేయాలని కోరారు. జూలై మొదటి వారం లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రూండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి జిల్లాలో ఒక అధికారిని నియమించాలని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామల దేవి, కమిషనర్ రాజు, ఈడి.ఎస్సీ కార్పొరేషన్ ,మనోహర్ బిసి. కార్పొరేషన్ ఈడి రాజా లింగు ఈడిఎం రవి పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలంలోని మొర్రిగూడ గ్రామపంచాయతీలో గల లోయ గ్రామంలో టేకం జంగు కు చెందిన ఇల్లు ప్రమాదం జరిగిన అగ్ని





ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధం అయిపోయింది ఇంటిలోని దేవుడు వద్ద పెట్టిన దీపం అంటుకొని ఇల్లు దగ్ధం అయినట్లు తాసిల్దార్ సూర్యప్రకాష్ తెలిపారు. తమ దృష్టికి రాగానే తమ సిబ్బంది సంఘటన స్థలాన్ని చేరుకొని పంచనమా నిర్వహించి బాధ్యత కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీలో రిజిస్ట్రేషన్ ఉన్న ఇళ్ల లేదా నూతనంగా నిర్మించబడి ఉందా అనేది తెలియాల్సి ఉందని ప్రభుత్వం నుంచి అందించే ఆర్థిక సహాయం కూడా అందిస్తామని ఇంద్రమ్మ ఇల్లు నిర్మాణానికి కూడా అవకాశం కల్పిస్తామని తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**గుడిహత్నూర్,సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంతో పాటు తోషం, సీతాగొంది, కమలాపూర్, మన్నూర్, శాంతాపూర్, సూర్య గూడ, డోంగ్రాగావ్, లింగాపూర్ గ్రామాలలో సోమవారం రంజాన్ వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నూతన వస్త్రాలు ధరించి సమీపంలో ఉన్న ఈద్గాల వద్దకు చేరుకొని సామూహిక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరిని ఒకరు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ప్రేమ సోదర భావం శాంతి చిహ్నమే



రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మత సామర్థ్యానికి చాటి చెప్పడమే స్ఫూర్తిదాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉంటారని తెలిపారు. చక్కగా వర్షాలు కురిసి పంటలు సుఖశాంతులతో జీవించాలని వారు ఆకాంక్షించారు. నమాజ్ అనంతరం తోషం ఈద్గా వద్దకు చేరుకొని కవిత గణేష్, రాథోడ్,ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నమాజ్, వచ్చిన చిన్నపిల్లలకు చాక్లెట్లు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు పెద్దవారి కోసం నీళ్లు మరియు తేనేటిపానీలను ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫిక్ ఇంట్లో రంజాన్ వేడుకలు

**తలమడుగు మార్చి 31 సూర్య మేజర్ న్యూస్:**

తలమడుగు మండలంలోని ఉండం గ్రామంలోనీ కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫిక్ ఇంటిదగ్గర రంజాన్ వేడుకలను



అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వచ్చినటువంటి ముఖ్య అతిథులు మాజీ జడ్పీటిసి గోక గణేష్ రెడ్డి ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్ లకు ఘనంగా స్వాగతం పలికి ముందుగా వారికి సేమ్యాను అందజేసి పండగ శుభాకాంక్షలు ఒకరికొకరు తెలుపుకున్నారు. ఇందు ముస్లింలంతా కలిసి మెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న ప్రవీణ్ రెడ్డి అక్బర్ సాంబశివ దేవన్న సత్తార్ లతీఫ్ షారుఫ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### రికార్డుల నిర్వహణ, నవీకరణ

## సక్రమంగా నిర్వహించాలి

### -ఎస్పీ అఖిల్ మహాజన్.

**అదిలాబాద్(జైనథ్),సూర్య మేజర్ న్యూస్:**

పోలీస్ స్టేషన్ ను సోమవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ రికార్డుల నిర్వహణ, నవీకరణ ప్రతిరోజు సరైన సమయంలో నిర్వహిస్తూ, ప్రతి గ్రామానికి విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించి పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా వ్యవస్థను నిర్మించాలని అన్నారు. పోలీసు మీకోసం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని,మండలంలో ఉన్న రౌడీ లపై సరైన రౌడీ షీట్లు ఏర్పాటుచేసి ప్రతిరోజు పర్యవేక్షించాలి అని తెలిపారు. గంజాయి పూర్తిగా నిర్మూలించే వరకు సమాచార వ్యవస్థను మరింత పటిష్టంగా మెరుగుపరచుకొని మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలని తెలిపారు. బ్లూ కోర్ట్, 100 డైల్



ప్రతిరోజు పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలైన నిర్వహించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, జ ఎ ా బ ు దారితనం,అలవర్చుకోని, నీతి నిజాయితీలతో విధులను నిర్వర్తించాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి ఎప్పటికప్పుడు కోర్టుల నందు నిందితులకు నేరస్తులకు శిక్షలు




పడేవిధంగా సాక్షులను సరైన సమయంలో కోర్టుల నందు హాజరు పరిచేలా చూసుకోవాలని అన్నారు. సీఐ,ఎస్ఐ స్థాయి అధికారులకు మంచి పేరు వచ్చే విధంగా ఉండాలన్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా విధులను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, జైనథ్ సి ఐ డి. సాయినాథ్, ఎస్సై వి. పురుషోత్తం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శబరిమాత భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**మావల,సూర్య మేజర్ న్యూస్**

శ్రీరామనవమి పురస్కరించుకొని బాలయ్య మహారాజ్, దేవన్న మహారాజ్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ నుండి వివిధ మండలా గ్రామాలకు చెందిన శబరిమాత భక్తులు నిర్వహించే పాదయాత్రలో లోక కళ్యాణార్థం భక్తులు కాలినడకన కామారెడ్డి జిల్లాలోని తాడ్వాయి గ్రామంలో వెలసిన శబరిమాత ఆలయాన్ని దర్శించుకొని అమ్మవారి ఆశిస్సులు పొందుతారు.పాదయాత్ర ప్రారంభోత్సవం సందర్భంగా తెలంగాణ



కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాదయాత్ర చేసే భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేసారు.దాదాపు ఈ పాదయాత్ర ఆదిలాబాదు నుండి 100 మందితో ప్రారంభమై తాడ్వాయి వరకు 500 మంది భక్తుల వరకు పాల్గొనున్నారు.ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మికత,సేవా భావం పెంపొందించుకోవడం ఎంతైనా అవసరం అని పేర్కొన్నారు. భక్తుల నిబద్ధత, శ్రద్ధను ప్రశంసిస్తూ, అభ్యుదయమైన సమాజ నిర్మాణానికి ఇలాంటి పాదయాత్రలు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు,శబరిమాత జిల్లా కమిటి అధ్యక్షులు లింగారెడ్డి,కోశాధికారి మల్లేష్ పట్టణ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్ గండత్ర్ ,మావలమండలం కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు వేముల, నలిమెల నవీన్ రెడ్డి,మాజీ ఎంపిపి గోవర్ధన్ రెడ్డి,ప్రభకర్, అంజిబాబు,లస్మన్న,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.భక్తులు శ్రీకాంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ,భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మావల మండల్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వేముల నాగరాజు, మావల మండల్ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, నలిమేలా నవీన్ రెడ్డి, రెండ్ల రాజన్న, వెంకటేష్, లాస్మన్న, గౌతమ్, గంద్రత్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్ ఐ

**చింతలమానేపల్లి, మార్చి 31, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోనీ మసీద్ వద్ద రంజన్ పండుగ సందర్భంగా



ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన చింతలమానేపల్లి ఎస్సై ఇస్లావత్ నరేష్. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్యా , ఆరె కుల మండల అధ్యక్షులు టొంబ్రే శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మేకల ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ ఉప్పులం మహేష్, పాలే సత్తయ్య, నాయకులు శంకర్ ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రూయ్యాడి హస్సేన్ హుస్సేన్ దేవస్థానంలో రంజాన్ వేడుకలు

**తలమడుగు మార్చ్ 31 సూర్య మేజర్ న్యూస్:**

తలమడుగు మండలంలోని రూయ్యాడి గ్రామంలో సోమవారం రోజు రంజాన్ పండగను పురస్కరించుకొని ప్రసిద్ధి గాంచిన రూయ్యాడి హస్సేన్ హుస్సేన్ దేవస్థానంలో ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేమియా పాయసం చేసి హస్సేన్ హుస్సేన్ దేవుళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ ప్రసాదాన్ని భక్తులందరికీ ప్రసాదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు మాజీ తెలంగాణ రాష్ట్ర విజయ డైరీ చైర్మన్ లోక భూమారెడ్డి,ఉపాధ్యక్షులు చిన్న గోక వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి మోతి శ్రీనివాస్, దేవస్థానం కార్యదర్శి ఎల్చల రామకృష్ణ ,ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండూరు గంగాధర్ ,మాజీ సర్పంచ్ పుంద్రు పోతారెడ్డి, నిట్టెడి గంగాధర్, నిమ్మల సుదర్శన్ రెడ్డి, గోక ప్రకాష్ రెడ్డి , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గుడిహత్నూర్

### ఎస్సై మహేందర్ కు సన్మానం

**గుడిహత్నూర్,సూర్య మేజర్ న్యూస్ :** గ్రూప్-1 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి డీఎస్పీగా ఎంపికైన గుడిహత్నూర్ ఎస్సై కరాండే మహేందర్‌ను సామాజిక సేవకుడు రత్న సాన్వి వెల్ఫర్ సొసైటీ వ్యవస్థాపకుడు ఉప్పారపు సత్యరాజ్ శుభాకాంక్షలు తెలిపి అంబెద్కర్




చిత్రపటాన్ని బహుకరించి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా సత్యరాజ్ మాట్లాడుతూ పట్టుదల,ఏకాగ్రతతో చదివి డి.ఎస్పి ఉద్యోగాన్ని సాధించిన ఎస్సై ను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువకులు ఉద్యోగాలు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో అమరేశ్వర్,సోయం సతీష్,రాహుల్,గణేష్, అశోక్, రాంకుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 3న జంబుగా ఐటీడీఏ నర్సరీ పండ్ల తోటల వేలం

ఆసిఫాబాద్,సూర్య మేజర్ న్యూస్:
ఐటిడిఏ ఉట్నూరు పరిధిలోని కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని జంబుగా ఉద్యాన నర్సరీ మామిడి పండ్ల తోటల వేలం ఏప్రిల్ 3న ఉన్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జంబుగా తోటలో బంగినపల్లి, దశేరి,తోతాపురి,రసాలు, హిమాయత్,లాంగ్రవంటి మామిడి హైబ్రిడ్ రకాలు ఉన్నాయని తెలిపారు.అయితే ఈ సంవత్సరం వేలంపాట లో మూడు సంవత్సరాలకు కలిపి అంటే 2025,2026,2027 పంట కాలానికి కలిపి ఈవండ్లతోటలవేలం జరుగుతున్నట్లు తెలిపారు.ఎవరికైతే తోట దక్కుతుందో ఈ



మూడు సంవత్సరాల పాటు వారే పూర్తి స్థాయిలో ఎరువులు వేయటం, సస్యరక్షణ చర్యలు చేపట్టటం వంటి యాజమాన్య పద్ధతులు చేపట్టాలి అని స్పష్టం చేశారు.ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు రూ.10,000/- (పదివేల రూపాయలు) ధారావత్తు సొమ్ముతో ఏప్రిల్ 3వ తేదీన ఉదయం 11.00 గంటలకు జంబుగా ఉద్యాన నర్సరీలో జరిగే బహిరంగ వేలంలో పాల్గొనాలని ప్రాజెక్ట్ అధికారి సూచించారు.వేలంలో తోటను దక్కించుకున్నవారు సగం సొమ్మును వెంటనే చెల్లించాలి అని,మిగతా సొమ్మును వారం రోజుల్లో చెల్లించాలని సూచించారు. మొత్తం సొమ్ము చెల్లించిన తర్వాతనే కాయలు కోయటానికి అనుమతి ఉంటుంది అని స్పష్టం చేశారు.మరిన్ని వివరాలకు ఐటిడిఏ ప్రాజెక్టు ఉద్యాన అధికారి లేదా సంబంధిత నర్సరీ సాంకేతిక అధికారులను ఫోన్ నంబర్లలో (8897478825, 9441020755) సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## బెల్లంపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు...

**- రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్**

**- ఈద్గాకు వేలాదిగా తరలివచ్చిన ముస్లింలు**

బెల్లంపల్లి, మార్చి 31, సూర్య మేజర్ న్యూస్:
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో రంజాన్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని అశోక్ నగర్ ఈద్గాకు ముస్లిం సోదరులు వేలాదిగా తరలివచ్చారు. మత పెద్దలు నిర్వహించిన




ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లింలు ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ రంజాన్ వేడుకల్లో బెల్లంపల్లి ఏసిపి ఏ.రవికుమార్, పట్టణ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్ దేవయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా పంచాంగ శ్రవణం

బెల్లంపల్లి, మార్చి 31, సూర్య మేజర్ న్యూస్:
తెలుగువారి తొలి పండగ ఉగాది ఈ రోజున షడ్రుచుల పచ్చడిని తినడం ఎంత ముఖ్యమో పంచాంగ శ్రవణం కూడా అంతే ముఖ్యమని అంటారు పెద్దలు ఉగాది రోజున జరిగే పంచాంగ శ్రవణానికి ఎన్నో ప్రాముఖ్యతలు ఉన్నాయి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా వాసవి క్లబ్ తాండూర్ ఆధ్వర్యంలో ఉగాది పండగ పురస్కరించుకొని ఆదివారం రాత్రి తాండూర్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రముఖ జ్యోతిష్య పండితులు సుబ్బా బాలాజీ శర్మ పంచాంగ శ్రవణం చేశారు. ఈ ఏడాది ఏ రాశి వారికి ఎలా ఉండబోతోంది అనేది వివరంగా చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా వాసవియన్ 107 ఏ కార్పొరేట్ వైస్ చైర్మన్ గోల్డెన్ స్టార్ కెసిజిఎఫ్ కెశెట్టి సంతోష్ కుమార్ హాజరై మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ అందరు ఆనందకరమైన ఆశీర్వాదకరమైన జీవితాన్ని మీ జీవితంలోకి కొత్త వెలుగులు తీసుకురావాలని, అందరికి శాంతి ప్రేమ సమృద్ధిగా దొరకాలని, వేసే ప్రతి అడుగులో విజయం దక్కాలని, ఉగాది పచ్చడి షడ్రుచుల సమ్మేళనం లాగా అందరి జీవితంలో కూడా అన్ని రకాల అనుభవాలు నిండాలని, అందరి జీవితంలో ఆరోగ్యాన్ని, సంపదను, ఆనందాన్ని ఇవ్వాలని ప్రత్యేక పూజలు చేయించారు.

### భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగను

## జరుపుకున్న ముస్లిం సోదరులు

**- ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న**

**చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి**

రామకృష్ణాపూర్, మార్చి 31, సూర్య మేజర్ న్యూస్
రామకృష్ణాపూర్ ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ ఈద్గా కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో పాత పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్నటువంటి ఈద్గా నందు ముస్లిం సోదరులు నమాజ్ ఆచరించుట కొరకు ఏర్పాట్లు చేయడం జరిగింది. మదీనా మస్జీద్ ఇమామ్ రంజాన్ పండుగ విశిష్టత తెలియచేసి, ఈద్ -ఉల్ -ఫితర్ ఈద్ నమాజ్ బిలాల్ మస్జీద్ ఇమామ్ అబ్దుల్ అజీజ్ నమాజ్ చదివించి ప్రత్యేక ప్రార్ధన చేయడం జరిగింది.అదే విధంగా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశా అనుసారం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు బిల్ కీ వ్యతిరేకంగా నమాజ్ కు వచ్చే ముస్లిం సోదరులందరూ కుడి చేతికి నల్ల రిబ్బన్ ధరించి తమ నిరసనను తెలిపారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ముస్లింల అభివృద్ధి కోసం చెన్నూరు నియోజకవర్గం లో ముస్లింల కోసం కోటి ఆరు లక్షల నిధులతో పనులు ప్రారంభించడం జరిగిందని తెలియజేయడం జరిగింది .రానున్న కాలంలో ఇంకా అనేక అభివృద్ధి చేయడం జరుగుతుందని. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు రద్దు కోసం తన కుమారుడు గడ్డం వంశీ కృష్ణ కూడా పార్లమెంట్లో మాట్లాడడం జరిగిందని గుర్తు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ యొక్క



కార్యక్రమంలో ముస్లిం సోదరులు అన్ని మస్జీద్ ల సదర్ కమిటీ సభ్యులు ఈద్గా కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, అక్బర్ అలీ,ఆరీఫ్, యాకుబ్ అలీ, డాక్టర్ సలీమ్, ఇమ్రాన్, తహర్, గౌస్, మేరజ్,ఖాజా, అబ్బాస్, తాజ్, అఫ్జల్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## దేవాపూర్ ముస్లిం యువత నల్ల బ్యాడ్జీలతో నిరసన

తలమడుగు మార్చి 31 సూర్య మేజర్ న్యూస్:
తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో ముస్లిం యువత మరియు పెద్దలు అందరు కలిసి వక్ బోర్డ్ బిల్ కినిరసనగా రాజ్యాంగ విరుద్ధంగా జరుగుతున్నటువంటి బిల్ కాబట్టి అందరు కలిసి రంజాన్ పండగ సందర్భంగా యువకులు పెద్దలు ఈ నల్ల చట్టానికి వ్యతిరేకంగా అందరు కలిసి చేతికి నల్ల బ్యాడ్జ్ తో నిరసన తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాపూర్ మత పెద్దలు మౌలానా యువత పాల్గొనడం జరిగింది.

## రోటి గూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో శవపేటిక అందజేత

జన్నారం, మార్చి 31, సూర్య మేజర్ న్యూస్ :
జన్నారం మండలం రోటి గూడ గ్రామంలో కార్మికుల సంక్షేమ సమితి సభ్యులు విరాళాలు సేకరించి శవపేటిక కొనుగోలు చేసి సోమవారం



గ్రామపంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా రోటి గూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి అధ్యక్షుడు ఉప్పు మల్లేశం అలాగే వ్యవస్థాపకులు సేపూరి గోపాల్ లు మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి జరిగి ఆరు సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటివరకు ఎనిమిది లక్షల పైబడి ఆర్థిక సహాయాలు చేయడం జరిగిందని భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అందజేసిన వారిలో రోటి గూడా గల్ఫ్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన కమ్యూనిటీ కోఆర్డినేటర్ చునార్కర్ విఠల్‌కు అంబేద్కర్ యువజన సంఘం ఘన సన్మానం

వాంకిడి, మార్చి 31:సూర్య మేజర్ న్యూస్
వాంకిడి ఇందిరా క్రాంతి పథకంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్‌గా సేవలందించి పదవీ విరమణ పొందిన చునార్కర్ విఠల్ ను వాంకిడి మండల కేంద్రంలోని జేత్వన్ బుద్ధ విహార్‌లో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువాతో ఘన గౌరవం అందజేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జయరాం మాట్లాడుతూ, విఠల్ ఉద్యోగ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించి అనేకమందికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. భవిష్యత్తులో బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం బౌద్ధ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆయనకు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉన్నతమైన జీవితం కొనసాగాలని అభినందనలు తెలిపారు.సన్మాన కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం కోశాధికారి విజయ్, సంఘం నాయకులు హంసరాజ్, అశోక్, విలాస్, శ్రామినేర్జు, రాకేష్, ప్రతాప్, చింటూ, సందీప్, మహేష్, జైపాల్, మిలింద్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రంజాన్ వేడుకలు

వాంకిడి ,మార్చి 31,సూర్య మేజర్ న్యూస్
వాంకిడి మండలంలోని ముస్లీమ్ సోదరులు సోమవారం రంజాన్ పండుగను అత్యంత ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి ఈద్గాలకు తరలి వెళ్లిన వారు సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ప్రార్థన అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపుకున్నారు. ఇఫ్తార్ సందర్భంగా ఇళ్లలో విశేష వంటకాలు సిద్ధం చేసి కుటుంబ సభ్యులు, మిత్రులతో ఆనందంగా పంచుకున్నారు. పేదలకు దానం చేస్తూ, సౌహార్దతను చాటారు.సామాజిక సమతా, మానవతా విలువలను ప్రతిబింబించే ఈ పవిత్ర పండుగ సందడిగా, ఆనందోత్సాహంగా సాగింది.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

ముధోల్, మార్చ్31,సూర్య మేజర్ న్యూస్:
మండల కేంద్రమైన ముధోల్ లోని దసుగరిగల్లీకి చెందిన యూరేకర్ పోతన్న(27)అనే యువకుడు నిజామాబాదులో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్సై సంజీవ్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మృతుడు గత రెండు రోజుల క్రితం ముధోల్ లోని ఓ విద్యుత్ స్తంభాన్ని ద్విచక్ర వాహనంతో ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన పోతన్నను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం భైంసా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న పోతన్న సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడికి భార్య కుమారుడు, కూతురు ఉన్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతి

భైంసా రూరల్,మార్చ్ 31,సూర్య మేజర్ న్యూస్
భైంసా మండలం మాటేగాం గ్రామంలో శతాధిక వృద్ధురాలు విజిగిరి భూదేవి(101)మృతి చెందడం జరిగింది.ఈ సందర్భంగా ఆమెకు కుటుంబీకులు,బంధువులు అశ్రునయనాలతో అంత్యక్రియలను నిర్వహించారు.అందరితో కలివిడిగా తిరుగుతూ ఉండే భూదేవి మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

నిర్మల్ ,సూర్య మేజర్ న్యూస్
నిర్మల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన లాయర్ అల్లూరి మల్లారెడ్డి కి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా దివ్యాంగుల సంఘం నాయకులు దరువు భోజన్న మాట్లాడుతూ సేవ గుణంతో పని చేసి అందరి మన్ననలు పొందడం వల్లనే పది సార్లు ఎన్నిక కావడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాల ధర్మపురి ,గంధం లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

